ప్రజాశక్తి

గురువారం 15 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఇంటి పట్టాల పంపిణీకి చర్యలు

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ఎమ్మెల్యే బాలినేనితో చర్చిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పేదలకు మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కల పాలెంలో సకల సౌకర్యాలతో కూడిన లేఅవుట్లలో ఇంటి పట్టాలు పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు ముమ్మరం చేసినటు కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. లేఅవుట్‌లో జరుగుతున్న పనులపై కలెక్టర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గంగాడ సుజాత ప్రకాశం భవనంలో సమావేశమై అధికారులతో సమీక్షించారు. అనంతరం మల్లేశ్వరపురంలో లేఅవుట్ వద్ద నిర్వహిస్తున్న జంగిల్ క్లియరెన్స్, పెగ్ మార్కింగ్ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల పట్టాలతో పాటు కన్వేయన్స్ డీడ్స్ కూడా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన 436 ఎకరాల భూమిని ఇప్పటికే సేకరించినట్లు తెలిపారు. భూముల కొనుగోలుకు సుమారు రూ.210 కోట్లు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందన్నారు. ఈ లేఅవుట్ అభివద్ధికి రూ.21 కోట్లు విడుదల చేసిందన్నారు. దాదాపు 22 వేల మంది లబ్దిదారులకు పట్టాలు ▶ 2లో

'రా.. కదలిరా' సభకు ఏర్పాట్లు

- లక్ష మంది లక్ష్యంగా సభా ప్రాంగణం
- ఏర్పాట్లలో నిమగ్నమైన నేతలు

సభ ఏర్పాట్లపై సమావేశం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టిడిపి రాష్ట్వవ్యాప్తంగా పార్లమెంట్ నియోకవర్గాల వారీగా చేపట్టిన రా కదలిరా సభలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఈ నెల 17న పర్చూరు నియోజకవర్గ పరిధిలోని ఇంకొల్లులో భారీ సభ నిర్వహించనున్నారు. అందు కోసం ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ బహిరంగ సభలో పాల్గొననున్నారు. టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ఆధ్వర్యంలో సభా ఏర్పాటు చేస్తున్నారు. ఇంకొల్లు సమీపంలోని పొలాల్లో బహిరంగసభ నిర్వహణ కోసం రైతులు తమ భూమిని ఇస్తూ అంగీకార పత్రాలు ఇచ్చారు. సభా ఏర్పాట్లలో భాగంగా టిడిపి నేతలు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మార్టూరు వద్ద ఉన్న ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమావేశం నిర్వహించారు. రా కదిలిరా సభ విజయవంతం కోసం కమిటీలు వేశారు. సభకు తారక రామా విజయభేరీ ప్రాంగణంగా నామకరణం చేశారు. బహిరంగ సభలో లక్ష ▶ 2లో

శంకుస్థాపనలో ఎమ్మెల్యే ఏలూరి, టిడిపి నాయకులు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి 3లో

బండ్ల గణేష్‌కు ఏడాది జైలు 3లో

సంజీవయ్య ఆశయాలను కొనసాగించాలి 3లో

సమసిన వైసిపి సంక్షోభం

- చెవిరెడ్డితో జత కట్టిన బాలినేని
- దర్శి నియోజకవర్గంలో ఇద్దరూ కలిసి పర్యటన

మాజీ మంత్రి బాలినేనితో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ,బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఎట్టకేలకు వైసిపిలో నాయకత్వ సంక్షోభం సమసి పోయింది. టిక్కెట్ల వ్యవహారంతోపాటు పార్టీ కోఆర్డినేటర్ నియామక విషయాల్లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అధిష్టానంతో అనేక అంశాలపై విభేదించారు. పార్టీ నేతలు ఆయనతో సుధీర్ఘంగా సంప్రదింపులు జరిపారు. ఆఖరిగా సిఎం జగన్‌తో భేటీ అయ్యాక బాలినేని సర్దుకుపోవాలనే ఆలోచనతో వ్యూహాత్మకంగా వ్యవహరించారు. సిఎం జగన్ చెప్పినవన్నీ అంగీకరించారు.ఓకే చెప్పేశారు. కొన్ని ఆయన పట్టుబట్టి సాధించుకున్నా.. కొన్ని అంశాల్లో సర్దుబాటు చేసుకున్నారు. సిఎంతో ఎక్కువ కాలం విభేదించినా నష్టం జరుగుతుందని భావించారు.ఎంపీ అభ్యర్థి విషయంలో మనసు మార్చుకున్నారు .అధిష్టానం సూచించిన చెవిరెడ్డి భాస్కరరెడ్డికే జై కొట్టారు. దీంతో సిట్టింగ్ ఎంపీ మాగుంటకు వైసిపి ప్రస్థానం కూడా ముగిసింది. ఆయన కోసం చివరి నిమిషం వరకూ బాలినేని గట్టిగా పనిచేశారనే ముద్రను మాత్రం వేయించు కోగలిగారు. పార్టీ కోఆర్డినేటర్‌గా నియమితులైన చెవిరెడ్డి భాస్కరరెడ్డి కూడా ఓపిగ్గా బాలినేని చుట్టూ తిరిగి దారిలోకి తెచ్చుకున్నారనే చర్చ కూడా సాగుతోంది. అన్ని వ్యవహారాలు తాను చూసుకుంటామని చెప్పడంతో బాలినేని కూడా మెత్తబడ్డారని వినికిడి. బుధవారం చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాజీ మంత్రి బాలినేని ఇంటికి వచ్చారు.కొద్ది సేపు ఇద్దరూ మాట్లాడుకున్నారు. ఇద్దరూ కలిసి ఒకే కారులో దర్శి నియోజకవర్గానికి వెళ్లారు. ఇద్దరూ కలిసి తొలిసారిగా ▶ 2లో

బంద్‌ను జయప్రదం చేయాలని ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కేంద్ర ప్రభుత్వ విధా నాలకు నిరసనగా ఈనెల 16న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఒంగోలులో బుధవారం బైకు ర్యాలీ నిర్వహిం చారు. నెల్లూరు బస్టాండ్ వద్ద నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకూ బైకు ర్యాలీ కొన సాగింది. బంద్‌ను, సమ్మెను జయ ప్రదం చేయాలని నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం ఆర్‌టిసి డిపో సెంటర్‌లో సభ నిర్వహించారు. సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను, కార్మికులను మోసం చేసిందన్నారు. నల్లచట్టాలు ఉపసంహరించుకున్నా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని తెలిపారు. రైతులు ఏ రాష్ట్రంలోనూ సుభిక్షంగా లేం న్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి. కొండారెడ్డి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.వీరారెడ్డి ▶ 2లో

సమసిన వైసిపి సంక్షోభం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యారు. చెవిరెడ్డితో బాలినేని జతకట్టారు. దర్శి నియోజకవర్గమే తొలి కార్యక్రమానికి వేదికైంది. దర్శిలో ఇన్‌ఛార్జి శివప్రసాద్‌రెడ్డి తన తండ్రి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సబ్బారెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని కోఆర్డినేటర్ చెవిరెడ్డి, మాజీ మంత్రి బాలినేని కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నేతలు దర్శిలో బూచేపల్లిని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూచేపల్లి కుటుంబం దర్శి నియోజకవర్గానికి చేసిన సేవలను. అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ చెవిరెడ్డి, మాజీ మంత్రి బాలినేని ప్రస్తావించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. జిల్లాలో బాలినేనితో కలిసి చెవిరెడ్డి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. దర్శి నుంచి వచ్చాక ఇద్దరూ కలిసి ఒంగోలులో ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. నియోజక వర్గాల్లో పర్యటనలపై దృష్టి సారించారు. ఇప్పటి వరకూ మాగుంటతో కలిసి ప్రయాణించిన బాలినేనికి ఇక నుంచి కొత్త నేత చెవిరెడ్డితో జత కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనే చర్చకు ఇదే నిదర్శనంగా భావించవచ్చు.

ఇంటి పట్టాల పంపిణీకి చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

పంపిణీ చేస్తామన్నారు. నష్ట పరిహారం పొందే విషయంలో రైతులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలను దష్టిలో పెట్టుకుని ఒక టౌన్ షిప్‌లా లేఅవుట్‌ను డెవలప్ చేస్తున్నట్లు తెలిపారు. మల్లేశ్వరపురం, అగ్రహారం లేఅవుట్‌కు 80 అడుగులతో అప్రోచ్ రోడ్డు ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ లోకేశ్వరరావు, మున్సిపల్ ఇంజినీర్ రహమనీ, హౌసింగ్ పీడీ పేరయ్య, సర్వే ఇన్‌స్పెక్టర్ పి. ప్రసాద్, తహశీల్దారు ఎం.సుజన్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయాలని ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

,ఎఐఎఫ్‌టియు న్యూ జిల్లా కార్యదర్శి సాయి, ఒపిడిఆర్ జిల్లా అధ్యక్షుడు చావలి సుధాకర్, ఇండియన్ లేబర్ పార్టీ అధ్యక్షుడు దాసరి సుందరం, సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్, నగర నాయకులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, షేక్ హుస్సేన్, జి. నాగేశ్వరరావు, చిరంజీవి, అత్తింటి శ్రీనివాసులు, దాసరి రమేష్, పేరయ్య, ఎఐటియుసి జిల్లా నాయకులు పివిఆర్.చౌదరి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఎఐ ఎస్ఎఫ్ జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

16న భారీ ప్రదర్శన

ఈనెల 16న బంద్‌లో భాగంగా ఉదయం పదిగంటలకు కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ నుంచి అద్దంకి బస్టాండ్, కలెక్టర్ ఆఫీసు మీదుగా బిఎస్ఎస్ఎన్ఎల్ ఆఫీసు వరకూ భారీ ప్రదర్శన నిర్వహించాలని, బిఎస్ఎన్ఎల్ ఆఫీసు వద్ద సభ నిర్వహించాలని ఈసందర్భంగా నాయకులు నిర్ణయించారు. హిట్ అండ్ రన్ చట్టానికి వ్యతిరేకంగా ఆటో కార్మికులు టైర్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రదర్శనలో పాల్గొంటారని నేతలు తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

టంగుటూరు : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను పాటించి ప్రమాదాలను నిర్మూలించాలని జిల్లా రవాణా శాఖ అధికారి సుశీల తెలిపారు. 35వ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సభ స్థానిక టోల్ ప్లాజా వద్ద బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ఎస్ఐ నాగేశ్వరరావు, టోల్ ప్లాజా ప్రాజెక్టు హెడ్ శివకుమార్, టోల్ ప్లాజాలోని పలు విభాగాల మేనేజర్లు విజయ భాస్కర్, ఆనంద్ సింగ్, చక్రవర్తి, చెన్నంశెట్టి సాంబయ్య, నాగేశ్వరరావు, పిఆర్‌ఒ కొత్తపల్లి నరసింహారావు, ఐటిలు వెంకట్, సతీష్, టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి ప్రకటించాలని..

ఇన్‌ఛార్జి మంత్రి నాగార్జున ఇల్లు ముట్టడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో 30 వేల టీచర్ పోస్టులతో మెగా డిఎస్‌సిని ప్రకటించాలని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బిఆర్. గౌస్ డిమాండ్ చేశారు. మెగా డిఎస్‌సి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని రాష్ట్ర సాంఘిక సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌ఛ;ఆర్జి మంత్రి మేరుగు నాగార్జున ఇంటిని బుధవారం ముట్టడించారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి, ఆనాటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి యువతపై మొసలి కన్నీరు కారుస్తూ తమ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేసే విధంగా మెగా డిఎస్‌సి నిర్వహిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక ఆ విషయాలను తుంగలో తొక్కారన్నారు. ఎన్నికల సమీపిస్తుండటంతో మరలా మినీ డిఎస్‌సి పేరుతో కొత్త నాటకానికి తెర లేపారన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి నివాసం ముందు బైఠాయించి దగా డిఎస్‌సిని రద్దు చేయాలని మెగా డిఎస్‌సి ప్రకటించాలని నినాదాలు చేశారు. మంత్రి నాగార్జున ఇంటి నుంచి బయటకు వచ్చి ప్రభుత్వం ఇప్పటి వరకూ యువత సంక్షేమానికి పెద్ద పీట వేసిందని డీఎస్సీ కి సంబంధించిన అంశం ముఖ్యమంత్రి స్థాయిలో ఉందన్నారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు బండి కిషోర్. జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల సాయి, ఒంగోలు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాయపాటి గిడ్యోను, నగర అధ్యక్షుడు దండుప్రోలు ప్రసాద్, యశ్వంత్, గుత్తి రాజు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మంత్రితో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

'రా..కదలిరా' సభకు ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంకొల్లు లోని పావులూరు రోడ్డులో టిటిడి కల్యాణ మండపం సమీపంలో 25 ఎకరాలలో సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్ కోసం భూమిని చదును చేశారు. ప్రజా సంక్షేమాన్ని నిస్మరించి, ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపుతో ఈసభను నిర్వహిస్తున్నారు. సభ ఏర్పాట్లను మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, నక్కా ఆనంద బాబు, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరశింహరెడ్డి, బాపట్ల, టిడిపి సంత నూతలపాడు ఇన్‌ఛార్జి బిఎన్. విజయకుమార్, టిడిపి బాపట్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

నిందితులను అరెస్టు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తూమాటి చెన్నమ్మ హత్య కేసులో చత్తీస్‌ఘడ్ నిందితులను అరెస్ట్ చేయాలని, కేసును ఎస్‌సి, ఎస్‌టి కేసుగా మార్చి విచారణ జరిపించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద చెన్నమ్మ బంధువులతో కలసి బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ యర్రగొండ పాలెం అంబేద్కర్ నగర్‌కు చెందిన తూమాటి చెన్నమ్య అనే వద్ధురాలు ఈనెల 7న బహిర్భూమికి వెళ్లి చీకటి పడినా ఇంటికి రాలేదని తెలిపారు. బంధువులు రాత్రంతా చుట్టుపక్కల వెతికారన్నారు. చెన్నమ్మ చెప్పులు, కర్ర మాత్రం మరుసటి రోజు ఉదయం కనిపించినట్లు తెలిపారు. వాటర్ ట్యాంక్ సమీపంలోని ముళ్ళ చెట్ల పొదలలో చెన్నమ్మ మృతదేహం కనిపించిందన్నారు. మృతదేహాన్ని పరిశీలించగా తల పగిలి రక్తం కారినట్లు తెలిపారు. దీంతో చెన్నమ్మ కుమారుడు తూమాటి చెన్నకేశవులు ఫిర్యాదు మేరకు యర్రగొండపాలెం ఎస్ఐ సుదర్శన్ ఈనెల 8న క్రైం నెంబర్ 33/2024 హత్య కేసుగా నమోదు చేసినట్లు తెలిపారు. యర్రగొండపాలెం లోని జానీ వాటర్ సర్వీసింగ్ పాయింట్‌లో చత్తీస్‌ఘడ్‌కు చెందిన కొంతమంది పనిచేస్తూ ఉంటారని వారిలో కొంతమంది ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తమకు తెలిసిందన్నారు దళిత మహిళ అత్యాచార హత్య కేసులో నిందితునిగా ఒకరినే చూపించి మిగతా వారిని తప్పించాలని పోలీసుల ప్లాన్ సిద్ధం చేశారన్నారు. చెన్నమ్మను హత్య చేసిన నిందితులు ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన లోహార్ కులానికి చెందిన వారని, వీరిది బిసి కులంగా ప్రభుత్వ గెజిట్‌లో ఉందన్నారు. పెన్షన్ డబ్బులు కోసం ఛత్తీస్‌ఘడ్ ముఠా గంజాయి, మద్యం మత్తులో ఒంటరిగా ఉన్న చెన్నమను అత్యాచారం చేసి దారుణంగా హత్య చేశారన్నారు.. వైద్య నివేదిక తెప్పించి కేసును ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్‌గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, జనుమాల నాగయ్య, మాలపొలు శాంతకుమార్, కాకుమాను రవి, దేవరపల్లి రమణయ్య, పాలేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, undersigned **NAGESWARA RAO AMARA (New Name)** S/o. Amara Subbarao, Resident of H. Nidamanur Village & Post, Naguluppalapadu Mandal, Prakasam District, Andhra Pradesh - 523183. Have changing my name from NAGESWARA AMARA (old name) to **NAGESWARA RAO AMARA (New name)** shall hence forth I am being called as **NAGESWARA RAO AMARA (New Name)** for all purposes.

పాస్ పోర్ట్ పోయినది

ఒంగోలుటౌన్ కి చెందిన గాలి శ్రీకాంత్ S/o ఆనందరావు అను నేను తెలియ జేయునది ఏమనగా తే01-02-2024 దినమా యొక్క పాస్ పోర్ట్ ఒంగోలు కోర్ట్ వద్ద పోయినది పాస్ పోర్ట్ నెంబర్ G3228207 కనుక ఎవరికైనా దొరికిన యెడల నాఅడ్రస్ గాని నాఫోన్ నెంబర్‌గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
గాలి శ్రీకాంత్,
S/o ఆనంద రావు,
NGO హెూం బ్యాక్ సైడ్,
దేవుడు చెరువు, ఒంగోలు
సెల్ నెం : 9703491919

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు
OS No : 37/2022

చిడిపోతు స్వాతి మరియు ఒకరు ...వాదులు
మరియు
అంగలకుర్తి నారాయణమ్మ మరియు ఒకరు ... ప్రతివాదులు

To
D1) అంగలకుర్తి నారాయణమ్మ, భర్త కోటయ్య, కరవది గ్రామం, ఒంగోలు మండలం, ప్రకాశంజిల్లా.

పై నెంబరు గల దావాలో మీ హాజరు నిమిత్తం అనేక పర్యాయములు సమన్లు పంపినప్పటికీ మీరు సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు తేది 06-03-2024న ఉదయం 10:30కి శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరు కావలసిందిగా ఆదేశించి నందున మీరు సదరు వాయిదా రోజున హాజరుకాని యెడల మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియ జేయమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఆళ్ళ హరిబాబు
ఆళ్ళ రవిచంద్ర
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ : 9848510650
8886237590

పాకల జట్టుకు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో శింగరాయకొండ మండలం పాకల మహిళా కబడ్డీ జట్టు ద్వితీయ స్థానం సాధించినట్లు కోచ్ పిల్లి హజరత్తయ్య తెలిపారు. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్‌లో ఈనెల 9 నుంచి 13 వరకూ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాకల మహిళా కబడ్డీ జట్టు సత్తా చాటి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఫైనల్లో విశాఖతో హోరాహోరీగా సాగిన పోరులో ప్రకాశం జట్టు చివరి వరకూ పోరాడి పోయింది. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3లక్షల నగదు, ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ప్రతిభ చూపి క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హజరత్తయ్యను ఉపాధ్యాయులు, అభినందించారు.

మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
ఓ.యస్.నెం:230/2021

పొట్టేళ్ల జయమ్మ ....వాది
మరియు
వడ్డెబోయిన హనుమాయమ్మ మరియు ఇతరులు ....ప్రతివాదులు

టు,
డి2) వడ్డెబోయిన అశోక్ రెడ్డి, తండ్రి లేటు సుబ్బారెడ్డి, పొదవారిపాలెం,పొందూరు గ్రామం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.
డి3) పెదపర్తి దీప్తి, తండ్రి లేటు సుబ్బారెడ్డి, పొదవారిపాలెం, పొందూరు గ్రామం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల దావా నందు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపియున్ననూమీకు జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీ హాజరు నిమిత్తం తేది. 04-03-2024 న వాయిదా అయిఉన్నది. ఆ రోజున ఉదయం 10-30 ని ॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీఆక్షేపణలు తెలియజేయగలరు లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఒంగోలు
తేది : 14-02-2024 ఇట్లు
ఉడుతా రవికుమార్
న్యాయవాది,ఒంగోలు.

<u>దావా సమను</u>
అండర్ ఆర్డరు 5 రూల్స్ 1& 5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. NO. 183/2022

షేక్ కూటగుండ్ల మహమ్మద్ రసూల్ ...వాది
V/s
షేక్ మస్తాన్ బీ & ఇతరములు ...ప్రతివాదులు

To
D1): షేక్ మస్తాన్ బీ W/o నాయబ్ రసూల్ @ కూటాగుండ్ల నాయబ్ రసూల్
D.No : 2-114-3, పాతూరు, కనిగిరి నగర పంచాయతీ & మండలం, ప్రకాశం జిల్లా.
D2): షేక్ నాయబ్ రసూల్@ కూటాగుండ్ల నాయబ్ రసూల్ S/o లేట్ మస్తాన్ సాహెబ్ @ కూటాగుండ్ల చిన మస్తాన్ సాహెబ్, R/o D.No. 2-114-3, పాతూరు, కనిగిరి నగర పంచాయతీ & మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీరు దావా నోటీసులు పేపర్ ద్వారా జారీ చేయు నిమిత్తం తేదీ : 01-03-2024కి వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం10.30 ని.లకు మీరు కానీ, మీ అద్వకేట్ ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల ఆరోజు మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

Place: కనిగిరి
Date: 14.02.2024. ఇట్లు
అన్నపురెడ్డి బాల్‌రెడ్డి,
వాది తరపు న్యాయవాది,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
Cell : 9293335550

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

ఏడుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు కస్తూరిబా పాఠశాల సమీపంలో అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం.. ఏల్చూరు గ్రామానికి చెందిన పదిమంది కూలీలు, ఏల్చూరికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మిరపకాయలు కోసేందుకు కూలి పనులకు వెళ్లారు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఆటోలో వస్తుండగా, కస్తూరిబా పాఠశాల వద్ద పొలాలకు పోయే గ్రావెల్ రోడ్డు నుంచి హైవే రహదారిపై ఒక్కసారిగా ఆటో ప్రయాణికులతో రావడంతో,

క్షతగాత్రులలిని వైద్యశాలకు తరలిస్తున్న దృశ్యం

తిరుపతి నుంచి పిడుగురాళ్ల వెళ్తున్న కారు వేగంగా ఢీకొంది. దీంతో ఆటో బోల్తా పడింది. క్షతగాత్రులను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆటో డ్రైవర్ షేక్ అల్లాహు(60) మృతి చెందాడు. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండుమల్లి వెంకాయమ్మ (52)బొప్పిడి మౌలమ్మ(50) మృతి చెందారు. 108 వాహనం లేకపోవడంతో, సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ నరసింహారావు, ఎస్ఐ పి సురేష్, క్షతగాత్రులను తమ వాహనాలలో ఎక్కించుకొని ఆసుపత్రికి తరలించారు. దీంతో ఏల్చూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

రా..కదిలిరా సభకు పోలీసుల అడ్డంకులు

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి

ప్రజాశక్తి - ఇంకొల్లు

వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ప్రభుత్వ పెద్దలు రాజకీయం చేస్తున్నారని, వారి ఆదేశాలతో రా..కదిలిరా సభకు పోలీసులు అడ్డంకులు సృష్టిస్తున్నారని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. ఈనెల 17న ఇంకొల్లులో నిర్వహించ తలపెట్టిన రా.. కదలిరా కార్యక్రమానికి అధికార పార్టీ అడ్డంకులు సృష్టిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పికి సభ నిర్వహణకు అనుమతులు కోరుతూ దరఖాస్తు చేసినట్లు తెలిపారు. హెలిప్యాడ్ అనుమతికి సైతం ఆర్ అండ్ బి అధికారులకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. అయితే ఓ రైతు దేవదాయ శాఖ భూములను లీజుకు తీసుకోవడంతో ఆ స్థలంలో సభ నిర్వహించేందుకు రైతుల సమ్మతితో దరఖాస్తు చేసినట్లు తెలిపారు. బహిరంగ సభకు తారకరామ విజయభేరి ప్రాంగణంగా నామకరణం చేసి బుధవారం శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. రాత్రి సమయంలో దేవాదాయ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు పనులు నిలిపివేయాలంటూ హుకుం జారీ చేసినట్లు పేర్కొన్నారు. అయితే బహిరంగ సభను అడ్డుకోవాలనే దురుద్దేశంతో పోలీసులతో వైసిపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు చేసిన ఫిర్యాదు కాపీని అడిగినప్పటికీ స్పందించకుండా పోలీసులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.ఏర్పాట్లు పూర్తయిన తర్వాత సభ నిలిపివేసేందుకు ప్రభుత్వ శాఖలతో అడ్డంకులు సష్టించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కుట్రలను మానుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

కారు బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- కొనకనమిట్ల

కొనకనమిట్ల 565 జాతీయ రహదారి భారత్ పెట్రోల్ బంకు సమీపంలో బుధవారం రాత్రి కారు బైకును ఢీ కొట్టింది. మార్కాపురం నుంచి పొదిలి వైపు వెళ్తున్న కారు కొనకనమిట్ల నుంచి చింతగుంటకు బైక్‌పై వెళుతున్న అమ్మిరెడ్డి గురవారెడ్డిని బలంగా ఢీకొట్టడంతో కుడికాలు మోకాలు వరకు నుజ్జునుజ్జయింది. క్షతగాత్రుడిని 108 వాహనంలో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ మాధవరావు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన అమ్మిరెడ్డి గురవారెడ్డి

లక్షరూపాయల బంగారం చోరీ

ప్రజాశక్తి-పొదిలి: పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డులో తోళ్లమడుగు దగ్గర ఓ ఇంటి తాళాలు పగులగొట్టిన దొంగలు లక్ష రూపాయల విలువైన బంగారాన్ని అపహరించారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఈ చోరీకి పాల్పడ్డారు. బీరువాలోని బంగారాన్ని దుండగులు దోచుకున్నారు. ఆలస్యంగా గుర్తించిన ఇంటి యజమాని కేకలు వేయడంతో అక్కడ ఉన్న వాళ్లు దుండగుల కోసం మాటువేసి ఒకరిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. దొరికిన దొంగను పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. సుమారు లక్ష రూపాయల విలువ చేసే బంగారం అపహరణకు గురైందని బాధితులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినీ నిర్మాత బండ్ల గణేష్‌కు ఏడాది జైలు

రూ.95 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు తీర్పు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చెక్కు బౌన్స్ కేసులో క్యారెక్టర్ ఆర్టిస్ట్, సినీ నిర్మాత బండ్ల గణేష్‌కు ఏడాది సాధారణ జైలు శిక్ష విధిస్తూ ఒంగోలు 2వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ పి.భానుసాయి బుధవారం తీర్పు చెప్పారు. ప్రకాశం జిల్లా మద్దిరాల ముప్పాళ్ళకు చెందిన జెట్టి జానకి రామయ్య వద్ద వ్యాపారం కోసం 2019లో బండ్ల గణేష్ రూ.95 లక్షలు అప్పుగా తీసుకున్నారు. అనంతరం జానకి రామయ్య చనిపోయాడు. దీంతో రామయ్య తండ్రి వెంకటేశ్వర్లు గణేష్‌ను డబ్బులు అడిగాడు. బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉన్నాయని పరమేశ్వర ఆర్ట్స్ ప్రొడక్షన్ పేరుతో రూ.95 లక్షలకు చెక్కు ఇచ్చాడు. ఆ చెక్కు బౌన్స్ అయ్యింది. ఈ క్రమంలో వెంకటేశ్వర్లు అనేకసార్లు బండ్ల గణేష్‌ను డబ్బులు ఇవ్వాలని కోరగా ఇవ్వలేదు. దీంతో జెట్టి వెంకటేశ్వర్లు ఒంగోలు 2వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించాడు. కేసు విచారణలో భాగంగా బండ్ల గణేష్ ఒంగోలు కోర్టుకు వచ్చారు. బాధితుడి తరపున లాయర్ గోనుగుంట శ్రీకాంత్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న జడ్జి నేరం రుజువు కావటంతో బండ్ల గణేష్‌కు ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ.95 లక్షల నష్ట పరిహారం, కోర్టు ఖర్చులకు రూ.10 వేలు బాధితుడి చెల్లించాలని చెబుతూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. హైకోర్టులో అప్పీలు చేసుకోవటానికి నెల రోజులను గడువు ఇచ్చారు.

జవాన్ వీర బ్రహ్మానందరెడ్డి మృతి

ప్రజాశక్తి-కొమరోలు: మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన జవాన్ మారంరెడ్డి వీర బ్రహ్మానందరెడ్డి మృతి చెందారు. ఈయన గత నెల 3వ తేదీన సెలవు నుంచి వచ్చి, తిరిగి యూనిట్‌కు ప్రయాణం చేస్తున్న సమయంలో న్యూజలపాయి గుడి (ఎన్‌జెపి) వద్ద అదృశ్యమయ్యారు. అప్పటి నుంచి ఆర్మీ, కుటుంబ సభ్యులు కలిసి గాలించగా బ్రహ్మానందరెడ్డి బ్యాగ్, డాక్యుమెంట్స్ ఎన్‌జేపి రైల్వే పోలీసుల వద్ద ఉన్నట్లు తెలిసింది. అంతలోనే మృతి చెందారని తెలిసింది. గుర్తు తెలియని వ్యక్తులు చంపి ఉంటారని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహం గుర్తించలేని విధంగా ఉన్నందున డిఎన్ఏ టెస్ట్ ఆధారంగా గుర్తించినట్లు తెలిపారు. మృతదేహాన్ని బ్రహ్మానందరెడ్డి స్వగ్రామం అయిన ఎర్రపల్లె గ్రామానికి తీసుకొచ్చారు. అనంతరం ప్రజల సందర్శ నార్థం బ్రహ్మానందరెడ్డి గృహం వద్ద ఉంచారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్ ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి తదితరులు జవాన్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం ఆర్మీ అధికారులు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

చెంచుగూడెంలో గిరిజనులకు అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం పంచాయతీ పరిధిలోని అంకమ్మ చెంచుగూడెంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ చెంచు గిరిజనులకు అందజేస్తున్న వివిధ రకాల ఆరోగ్య పథకాల సేవలు, మెడికల్ క్యాంపుల వివరాలు వెల్లడించారు. గర్భిణులు కోసం ఏర్పాటు చేసిన బర్త్ వెయిటింగ్ సెంటర్‌ని ఉపయోగించుకొని సురక్షిత ప్రసవాలు పొందాలని సూచించారు.

గర్భిణులు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని తెలిపారు. సరియైన పోషకాహారాలు తీసుకొని, మందులు ఆసుపత్రి నుంచి పొంది రక్తహీనతను నివారించుకోవాలన్నారు. వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడు మాట్లాడుతూ చెంచు గిరిజనులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందజేయాలన్నారు. నీటి కొరత గల ప్రాంతాలలో ఏదైనా ప్రత్యామ్నాయాలను చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రత్యేకాధికారి కందుకూరి నాగేశ్వరరావు, ఎంపిడివో వైవీ నాగేశ్వరప్రసాద్, అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ కన్సల్‌టెంట్ హైమా గార్గిదాస్, పిఎంయు సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రేమ తేజ, ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్ కుమార్, వెంకట కృష్ణ, మధుసూదనరావు, షేక్ కమురుద్దీన్, వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ నాయబ్ రసూల్, సచివాలయం, సార్డ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీతోనే రాష్ట్ర అభివృద్ధి

ప్రజాశక్తి-పొదిలి

ప్రచారంలో భాగంగా ఓ హోటల్ వద్ద కందుల విగ్నేష్ రెడ్డి

బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి అన్నారు. బుధవారం రెండో రోజు కందుల విగ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో పొదిలి పట్టణంలోని 3వ వార్డులో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు, పూలదండలు, శాలువాలతో ఆహ్వానించారు. రాష్ట్రంలో అవినీతి అక్రమాల పాలనతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కాటూరి వెంకట నారాయణ బాబు, గునుపూడి భాస్కర్, కాటూరి నారాయణ ప్రతాప్, ఆవులూరి యలమంద, ముల్లా ఖుర్దూస్, యర్రంరెడ్డి వెంకటేశ్వర్లరెడ్డి, షేక్ రసూల్, జ్యోతి మల్లికార్జున, షేక్ మస్తాన్ వలి, కాటూరి శ్రీను, షేక్ షబ్బీర్, పోపూరి నరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాట్లాడుతున్న సిఐ రాములు నాయక్

వృద్ధురాలి హత్య కేసులో నిందితుడిని యర్రగొండపాలెంలోని దూదేకుల జానీకి చెందిన నేషనల్ వాటర్ సర్వీసింగ్ పాయింట్ వద్ద బుధవారం అరెస్టు చేసినట్లు సిఐ కె రాములు నాయక్ తెలిపారు. ఈ నెల 7వ తేదీన ఉదయం 10.30 గంటల సమయం లో యర్రగొండపాలెంలోని అంబేద్కర్ నగర్ శ్మశాన వాటికకు బహిర్భూమికి వచ్చిన తూమాటి చెన్నమ్మ(78)పై అప్పటికే కాపుకాసిన నిందితుడు దాడి చేశాడు. స్పృహ కోల్పోయిన వృద్ధురాలిపై అత్యాచారం చేశాడు. ఆమె మృతిచెందడంతో ఆమె వద్ద ఉన్న రూ.1,500 దొంగలించుకొనిపోయాడు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితుడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ జిల్లా తీర్థ గ్రామానికి చెందిన సుషేన్ కశ్యప్. ఇతను బతుకుదెరువు కోసం యర్రగొండపాలెంకి వచ్చి దూదేకుల జానీకి చెందిన నేషనల్ వాటర్ సర్వీసింగ్ పాయింట్‌లో పని చేస్తూ పక్కనే ఉన్న రూములో ఉంటున్నాడు. చెడు అలవాట్లకు బానిసయ్యాడు. తన సంపాదన సరిపోక పోవడంతో ఎలాగైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. అంబేద్కర్ నగర్ శ్మశాన వాటికకు బహిర్భూమికి వచ్చే వారి కదలికలు గమనిస్తూ ఉన్నాడు. ఈ క్రమంలో బహిర్భూమికి వచ్చిన తూమాటి చెన్నమ్మను హతమార్చాడు. కాగా చెన్నమ్మ కుమారుడు చెన్నకేశవులు ఫిర్యాదు మేరకు మార్కాపురం డిఎస్పీ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం సిఐ కె రాములు నాయక్ దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్టు చేశారు.

వివాహితను అప్పగించిన పోలీసులు

ప్రజాశక్తి-చీమకుర్తి: కనిపించకుండా పోయిన ఓ వివాహితను పోలీసులు ఆమె భర్తకు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన రంజన్ భారతి తన భార్య రస్మిత భారతితో కలిసి చీమకుర్తి మండలం యల్లయ్యనగర్‌లో నివాసముంటున్నాడు. రస్మిత భారతి ఈ నెల 3న సాయంత్రం 5 గంటల నుంచి కనిపించలేదు. దీంతో భర్త రంజన్ భారతి ఈ నెల 6న పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రస్మిత భారతి రాజస్థాన్‌లో ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ నెల 10న పోలీసులు రాజస్థాన్ వెళ్లి రస్మిత భారతిని గుర్తించి ఇక్కడకు తీసుకొచ్చి భర్త రంజన్‌కు బుధవారం అప్పగించారు. సిఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేసి కేసు మిస్టరీని ఛేదించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వివాహితను అప్పగిస్తున్న పోలీసులు

పొగాకు బ్యారెన్లు దగ్ధం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పొగాకు క్యూర్ జారి మొద్దుగొట్టంపై పడటంలో మంటలు చెలరేగి రెండు పొగాకు బ్యారెన్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తోకల వెంకటేశ్వర్లు, తోకల శేషారావుకు చెందిన బ్యారెన్లతో పొగాకు క్యూరింగ్ జరుగుతోంది. ఈ క్రమంలో పొగాకు క్యూర్ మొద్దుగొట్టంపై పడటంతో మంటలు చెలరేగాయి. దీంతో వెంకటేశ్వర్లుకు చెందిన బ్యారెన్‌లోని పొగాకు మొత్తం కాలి బూడిద అయ్యింది. శేషారావుకు చెందిన పొగాకు కొంత మేర దగ్ధమైంది. మిగిలిన పొగాకు కూడా పనికి వస్తుందో లేదో తెలియని పరిస్థితి. ప్రమాదం గురించి తెలుసుకున్న చీరాల అగ్నిమాపక కేంద్ర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.16 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు.

కదిలిరా..! సభకు భారీ ఏర్పాట్లు

- లక్షన్నర మందితో భారీ సభా ఏర్పాట్లు
- ఈ సభ బాపట్ల జిల్లాలో నూతన అధ్యాయం
- రా కదలిరాతో వైసిపి ప్రభుత్వ పతనం
- జిల్లాలో అన్ని స్థానాల్లోనూ ఘనవిజయం సాధిస్తాం
- టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మాజీ సిఎం, టిడిపి అధినేత ఇంకొల్లులో నిర్వహించనున్న రా.. కదలిరా సభ బాపట్ల జిల్లాలో నూతన అధ్యాయం సృష్టించనున్నదని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఈనెల 17న బాపట్ల పార్లమెంట్ పరిధిలో కదలిరా బహిరంగ సభ ఇంకొల్లులో నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక పాలనను సాగనంపేందుకు టిడిపి అధినేత చంద్రబాబు రా కదలిరా సభతో శంఖారావం పూరిస్తున్నారని అన్నారు. వైసిపి దౌర్జన్యాలు, అరాచకాలను ఎండ కట్టేందుకు ప్రజలను చైతన్యం చేసేందుకు అవిశ్రాంతంగా పోరాడుతున్నారని అన్నారు. వైసిపి దౌర్జన్యాలు ధమనకాండను ఎదుర్కొంటూ బాపట్ల జిల్లాలో టిడిపి మహాశక్తిగా ఆవిర్భవించిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. సభకు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి లక్షన్నరుకుపైగా ప్రజలు హాజరవుతారని అన్నారు. ప్రజా సంక్షేమం విస్మరించి, ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలని కోరారు. ఈ సభతో వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది పలకాలని అన్నారు.

బాపట్ల జిల్లా క్లీన్ స్వీప్ చేస్తాం : ఆనందబాబు

ప్రస్తుతం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నాయకత్వంలో బాపట్ల జిల్లాలో టిడిపి పటిష్టంగా ఉందని, రానున్న ఎన్నికల్లో అన్నీ నియోజకవర్గాల్లో టిడిపి ఘన విజయంతో క్లీన్ స్వీప్ సాధించడం ఖాయమని పోలీట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గత నాలుగేళ్లుగా జిల్లాలో టిడిపి అభివృద్ధికి ఎమ్మెల్యే ఏలూరి కృషి అభినందనీయమని అన్నారు. వైసిపి దౌర్జన్యాలకు బెదరకుండా అక్రమ కేసులకు భయపడకుండా దీటుగా ఎదుర్కొని జిల్లాను అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. రానున్న టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఏలూరి కీలక స్థానం పొందుతారని అన్నారు. ఇంకొల్లు సభతో బాపట్ల జిల్లా దశ దిశ మారనుందని, ప్రజలంతా రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు వెంట నడవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, బీఎన్ విజయ్ కుమార్, బాపట్ల ఇంచార్జ్ నరేంద్ర వర్మ, జనసేన ఇంచార్జ్ విజయకుమార్, చీరాల ఇంచార్జ్ కుమారుడు ఎం అమర్నాథ్, టిడిపి రాష్ట్ర నాయకులు చిట్టి, వేములకొండ శ్రీనివాస్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి దయా బాబు, గునుగుంట్ల కోటేశ్వరరావు, తాత జయ ప్రకాష్, పిల్లి మాణిక్యరావు, సజ్జ హేమలత పాల్గొన్నారు.

ఏర్పాట్లను వివరిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్కె షంషుద్దీన్

పర్చూరు : ఈనెల 17న ఇంకొల్లులో రా కదలిరా తారకరామా విజయభేరీ ప్రాంగణంలో జరిగే చంద్రబాబు సభను జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు ఎస్కె సంశుద్దీన్ కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న విధానాన్ని ఎండగట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలని కోరారు. సభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఎవి కృష్ణ, మానవ హరిబాబు, కొండ్రకంటి శివ, సిరిగిరి శివ నాగేశ్వరరావు, శ్రీరామ్ వెంకట సుబ్బారావు, చెరుకూరి శ్రీధర్, కొరిటాల సురేషు, కొల్లా శ్రీనివాసరావు, ఎల్ సుమన్, సిరిగిరి నాగేశ్వరరావు, కొల్లా బుల్లిబాబు పాల్గొన్నారు.

సభా ప్రాంగణానికి ఎమ్మెల్యే ఏలూరి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రా..! కదిలిరా...! సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 17న ఇంకొల్లులో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అధ్యక్షతన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు రా.. కదలిరా సభ భూమి పూజ మహోత్సవం బుధవారం కన్నుల పండుగలా నిర్వహించారు. విశాలమైన సభ, కార్యకర్తలు కూర్చునేందుకు ఏర్పాట్లు, పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పర్చూరు నియోజకవర్గంలోని కార్యకర్తలంతా భారీగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, చీరాల ఇంచార్జ్ మద్దులూరి మాకొండయ్య తనయుడు గౌరీ అమర్నాథ్, కనిగిరి ఇంచార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి, బాపట్ల ఇంచార్జ్ నరేంద్ర వర్మ, సంతనూతలపాడు ఇంచార్జ్ బిఎన్ విజయ్ కుమార్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమిపూజ వద్ద మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి

నాయకులు, కార్యకర్తలతో సమీక్షిస్తున్న ఆనంద్‌బాబు

కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి -వేమూరు

ఎన్నికలు ఏ సమయంలో వచ్చినా వాటిని సమన్వయంతో ఎదుర్కొనేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని మాజీమంత్రి నక్కా ఆనందబాబు సూచించారు. చుండూరు మండలం మండూరు గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజలకు అండగా ఉంటూ బాబు షఉరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. వైసిపి పాలన పట్ల విసుగు చెందిన ప్రజలకు అండగా ఉండి వారి జీవితాలు మెరుగుపడేందుకు టిడిపి అధికారం చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. టిడిపి, జనసేన నాయకులు సమన్వయంతో కలిసి సమిష్టిగా పనిచేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి ఊస రాజేష్, జనసేన నాయకులు, మండూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న హనిమిరెడ్డి

కలెక్టర్ దృష్టికి సమస్యలు

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

జగనన్నకు చెబుదాం స్పందనలో నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను వైసిపి ఇన్చార్జి పాణెం చిన్న హనిమిరెడ్డి కలెక్టర్ పి రంజిత్ భాషా దృష్టికి తీసుకువెళ్లారు. జగనన్న పోర్టల్లో స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా జగనన్నకు చెబుదాం స్పందన కొనసాగడం చాలా సంతోషదాయకమని హనిమిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, యూత్ అధ్యక్షులు కల్లి ప్రసాదరెడ్డి, పార్టీ నేతలు ఏల్చూరి రవీంద్రబాబు, షేక్ శ్రీనువలి, సర్పంచులు శివ పార్వతి, హరిబాబు, మాదాల కృష్ణకుమారి, శివన్నారాయణ, జూపల్లి రాఘవరావు, ధూళిపాళ్ళ బుల్లి రామయ్య, సహకార సంఘం అధ్యక్షులు ఒంగోలు సుబ్బారావు పాల్గొన్నారు.

రఘుపతికి టిక్కెట్ ఇవ్వొద్దు

ప్రజాశక్తి - బాపట్ల

ముప్పిరి రాజశేఖర్ బాబు

తాను మాత్రమే కరెక్ట్ మిగతావారు అవినీతి పరులే అన్నట్లుగా ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడడం సరికాదని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పిరి రాజశేఖర్ బాబు అన్నారు. బాపట్లలో ఆయన విలేకరులతో బుధవారం మాట్లాడారు. రఘుపతి తండ్రి కోన ప్రభాకరరావు గవర్నర్‌గా పనిచేస్తున్న సమయంలో అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయ్యారనే ఆరోపణలు కూడా ఉన్నాయని అన్నారు. ఇప్పుడు కోనపై కూడా అవినీతి ఆరోపణలు చాలా వచ్చాయని అన్నారు. ఒకరిని విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బాపట్ల టికెట్ రఘుపతికి ఇవ్వద్దని సిఎం జగన్మోహన్ రెడ్డిని కోరుతున్నామని అన్నారు. రఘుపతికి సీటిస్తే ఓడిపోతుందని అన్నారు. ఈ విషయంలో సీఎం సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

'జగనన్నకు చెబుదాం'కు స్పందన

- 430అర్జీల స్వీకరణ
- అప్పటికప్పుడే సమస్యలకు పరిష్కారం
- పారిశుధ్యంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందనకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. అర్జీదారులు నుండి కలెక్టర్ రంజిత్ భాష స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఎన్ని రోజులుగా సమస్యలు ఉన్నాయంటూ విచారించారు. మల్లాయపాలెం, నక్క బొక్కలపాడు గ్రామాలకు సంబంధించిన గ్రానైట్ సీనరేజీ నిధులను కొనిదేన పంచాయితీకి బదలాయించుకోవడం పట్ల ఆయా గ్రామాల సర్పంచులు జూపల్లి రాఘవరావు, ధూళిపాళ్ల బుల్లి రామయ్య ఫిర్యాదు చేశారు. సంబంధిత నిధులను పంచాయతీలకు చెల్లించేలాగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రంజిత్ భాష హామీ ఇచ్చారు. కొణిదెన మాజీ సర్పంచ్ ఆంజనేయులు తాను చేసిన పనులకు సంబంధించి గత మూడేళ్లుగా నిధులు చెల్లించలేదంటూ కలెక్టర్ దృష్టికి తీసుకు పోయారు. దీనికి స్పందించిన ఆయన ఇన్ని రోజులు బిల్లు చెల్లించకపోవడం పట్ల సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్వరం బిల్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలోని వి కొప్పెరపాడు ఎస్టి కాలనీ నుండి నివాస గృహాల మీదగా విద్యుత్ లైన్ వెళుతున్న కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు పిర్యాదు చేవారు. ఏళ్ల తరబడి ఈ విధమైన సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదంటూ విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీల్లో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయటం, మిగిలిన గృహాలు ఏఏ దశలో ఉన్నాయో పీడీతోపాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మాట్లాడారు. లక్ష్యాలు పూర్తి చేయకపోతే వారికి అడ్వాన్సులు చెల్లించినందున బాధ్యులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. బల్లికురవ, మల్లాయపాలెం, కొప్పెరపాడుతో పాటు మరి కొన్ని పంచాయతీల్లో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, సైడ్ కాలువల పూడికతీతలతో, శానిటేషన్ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలని, తీవ్రమైన వీధికుక్కల సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. బల్లికురవ ముస్లిం కబరిస్తాన్ సబ్ డివిజన్ జరిగే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ సుభద్రకు సూచించారు. కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీను వలి, షేక్ ఖాదర్ ఇందుకు సంబంధించిన వివరాలతో అర్జీ అందజేశారు. తీసుకున్న అర్జీలను సత్వరం పరిష్కరించగా మిగిలిపోయిన వాటిని సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేసి వెంటనే నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణరెడ్డి, డిఆర్ఓ వెంకటరమణ, ఎపీడి కృష్ణ, విద్యుత్ డిఈ మస్తాన్‌రావు, సీఐ నరసింహారావు, తాసిల్దార్ సుభద్ర, ఎంపీడీఓ హనుమారెడ్డి, ఎస్ఐ నాగశివారెడ్డి పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాష

కమిషనర్ మాట్లాడుతున్న మాజీ మంత్రి పాలేటి రామారావు

పంట భూములు కాపాడాలి

మున్సిపల్ కమిషనర్‌కు పాలేటి వినతి

ప్రజాశక్తి - చీరాల

గవినివారిపాలెం, అక్కయ్యపాలెం ఎత్తిపోతల పథకం కింద ఉన్న వ్యవసాయ భూములు పాడైపోకుండా చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు మున్సిపల్ కమిషనర్ విజయసారథిని బుధవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి నుంచి దండు బాటవైపు వచ్చే మురుగు నీరు ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువలో కలవడం వలన ఈపురుపాలెం, గవినివారిపాలెం ఎత్తిపోతల పథకాల కింద ఉన్న భూములు పాడైపోతున్నాయని తెలిపారు. దండు బాట నుండి వచ్చే మురుగు నీటిని ఈపురుపాలెం స్ట్రైట్ కట్‌లో కలవకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకువెళ్లి కుందేరులో కలపాలని కోరారు. స్పందించిన కమిషనర్ పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కటకం శ్రీనివాసరావు, ఆశాది అంజిరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో సరస్వతీ పూజ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని వంకాయలపాడు శ్రీ సాయిరామ గురుకుల పాఠశాల్లో వసంత పంచమిని సందర్భంగా సరస్వతి పూజ బుధవారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ దంపతులు పూజలో పాల్గొన్నారు. వసంత పంచమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

భారత్ బంద్ జయప్రదానికి ప్రచారం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఈ నెల 16న జరగనున్న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు డి సోమయ్య కోరారు. వెలుగొండ ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, నిర్వాసితులను ఆదుకోవాలని ఆయన కోరారు. పెద్దదోర్నాలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో బందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. భూ హక్కుల చట్టం, అటవీ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జామాయిల్, సుబాబుల్ పంటలకు మద్దతు ధరను ప్రకటించాలని అన్నారు. ఈ సందర్భంగా జరిగే సమ్మెలో, గ్రామీణ బందులో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ కార్యదర్శి తిరుపతిరెడ్డి, సిఐటియు నాయకులు పిచ్చయ్య, దావీదు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ భారత బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మా బాలనాగయ్య కోరారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని పెద్దనాగులవరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను సవరించే విధానాన్ని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రేపని తిరుపతయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తురగా ఏడుకొండలు, సిఐటియు మండల నాయకులు జమ్ముల నాగరాజు, ఓర్సు అడివయ్య, డి వెంకటస్వామి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



దోర్నాలలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సోమయ్య తదితరులు

పెద్దనాగులవరంలో ప్రచారం నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలనాగయ్య తదితరులు

యర్రగొండపాలెం: కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన జరుపతల పెట్టిన గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ అన్నారు. బుధవారం యర్రగొండపాలెంలోని సిఐటియూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, చేపట్టిన దుర్మార్గపు పద్ధతులను తిప్పికొట్టడానికి ప్రజలంతా ఐక్యం కావాలన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రోజువారీగా రూ.600 ఇస్తూ 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, సిపిఎం మండల కార్యదర్శి టంగుటూరి సత్యనారాయణ మాట్లాడారు. కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కనిగిరి: కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో బుధవారం సాయంత్రం సిఐటియు పట్టణ కమిటీ సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు పట్టణ కార్యదర్శి పీసీ కేశవరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలైనా అభివృద్ధి ఊసే పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేలా, కార్పొరేట్లకు పట్టం కట్టేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలపటం దురదృష్టకరమన్నారు. మతతత్వాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. ఈ నెల 16న చేపట్టే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు ఖాదర్‌వలి, ప్రసాద్, లక్ష్మయ్య, నరేంద్ర, పీరావలి, సుకన్య, రమాదేవి, వెంకటరెడ్డి, పిచ్చయ్య, ప్రసన్న, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో మాట్లాడుతున్న సిఐటియూ జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ

కనిగిరిలో మాట్లాడుతున్న పీసీ కేశవరావు

ఉగ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

రాబోయే శాసనసభ ఎన్నికలలో ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. హనుమంతునిపాడు మండలంలోని నందనవనం పంచాయతీ పాపిరెడ్డిపల్లి గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కనిగిరి గడ్డపైన నాయకులు, కార్యకర్తలు భేదాభిప్రాయాలు లేకుండా కష్టపడి తెలుగుదేశం జెండాను ఎగుర వేయాలని కోరారు. ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని హనుమంతునిపాడు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి వెంకట సుబ్బయ్య, గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, మాలపాటి తిరుపతిరెడ్డి, నందనవనం బూత్ ఇన్‌ఛార్జి పెంచికల రామకృష్ణ, మురహరి శ్రీనివాసులు, తదితర తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

గ్రూపు-1 శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

శ్రీశైలం ఐటిడిఏ పరిధిలోని నంద్యాల, ప్రకాశం, పల్నాడు జిల్లాలలో గ్రూపు-1 పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న చెంచు, సుగాలి, ఎరుకల, యానాది అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఐటిడిఏ పీవో డాక్టర్ రవీంద్రారెడ్డి బుధవారం తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా బయోడేటా ఫారం, కులధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, గ్రూపు-1కి దరఖాస్తు చేసుకున్న రిజిస్ట్రేషన్ ఫారం తమ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

ఎస్ఐ ప్రేమ్ కుమార్‌ను సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

ఎస్ఐని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ బి ప్రేమ్‌కుమార్‌ను మండలంలోని వైసిపి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, నారాయణస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సిద్దు వెంకట్‌రెడ్డి, ముడుమాల నారాయణ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రాధాకృష్ణా రెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, దుగ్గిరెడ్డి కృష్ణారెడ్డి, సంగిశెట్టి వాసు, ఆలా లక్ష్మయ్య, బోయిన లక్ష్మయ్య పాల్గొన్నారు.

జంకెను కలిసిన మంచికల, గర్రె

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఏపీఐఐసీ చైర్మన్‌గా నియమితు లైన వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని కొనకన మిట్ల మండలం వాగుమడుగు మాజీ ఎంపిటిసి మంచికల చిన్నకోటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల మాజీ అధ్యక్షులు గర్రె శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ బుధవారం కలిశారు. మార్కాపురంలోని జంకె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

'అన్నా'కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-పొదిలి: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్లి మరోసారి భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా నియమితులైన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. బుధవారం పొదిలికి వచ్చిన సందర్భంగా ఆయనకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా దర్శి మాజీ ఎమ్మెల్యే సానికొమ్ము పిచ్చిరెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి నివాసానికి వచ్చిన అన్నాకు నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. నాయకుల పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో అన్న రాంబాబు మాట్లాడారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కనిగిరి

ఏపీ జెఎసి పిలుపు మేరకు కనిగిరి తాలూకా ఎన్జీవో సంఘ అధ్యక్షులు పిల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మండల పరిషత్, పాఠశాలలు, సచివాలయాల వద్ద నిరసన తెలిపారు. పిఆర్‌సి, డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఎన్జీవో సంఘ నాయకులు పాల్గొన్నారు.

సిఎస్ పురం రూరల్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాంప్రసాద్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎన్జీవోలు ఉద్యమ కార్యాచరణలో భాగంగా బుధవారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారు కార్యాలయంలో అందజేశారు. ఏపీ ఎన్జీవోలు చేపట్టిన నిరసనకు సిఎస్ పురం వైస్ ప్రెసిడెంట్ పాములపాటి నరసయ్య మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సుందరరామయ్య, పంచాయతీ కార్యదర్శి వాణి, ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సుధీర్, తహశీల్దారు కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కనపర్తి పద్మనాభం, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ మహేష్, ఎంపీడీవో, తహశీల్దారు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరిలో ఎన్‌జిఒలు, ఉద్యోగుల నిరసన

సిఎస్ పురంలో నినాదాలు చేస్తున్న ఎన్‌జిఒలు

హామీలపై జీవోలు ఇవ్వాలి: సిఐటియు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరులోని మున్సిపల్ కార్మికులు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. 2023 డిసెంబర్ 26వ తేదీ నుంచి 2024 జనవరి 9వ తేదీ వరకు 16 రోజులు పాటు మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారని, ఈ సమ్మె సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్లు రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో జరిపిన చర్చల్లో మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ అంగీకరించి సమ్మె విరమింపజేశారు. కానీ నేటికీ ప్రభుత్వం ఆ జీవోలు విడుదల చేయలేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జీవోలు వెంటనే రిలీజ్ చేయాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి నాగయ్య, ఎం మురళి, కే బాలయ్య, పి రవికుమార్, రవణమ్మ, డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

సమన్వయంతో పనిచేసి బూచేపల్లిని గెలిపిద్దాం

ప్రజాశక్తి-దర్శి: 2024 సార్వత్రిక ఎన్నికల్లో దర్శి నియోజకవర్గం నుంచి వైసిపి తరపున పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. వైసిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో బుధవారం వైసిపి దర్శి నియోజకవర్గ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. పార్టీ జిల్లా కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అందరూ మన్ననలు పొందిన వ్యక్తిగా కొనియాడారు. అంతకు ముందు కార్యాలయాన్ని ప్రారంభించి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అభిమానులు గజమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, తూము వెంకట సుబ్బారెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఎస్ఎం బాషా, కుమ్మిత అంజిరెడ్డి, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, పోశం మధుసూదన్‌రెడ్డి, కోటా రామిరెడ్డి, వీరగంధం కోటయ్య, మోషేతో పాటు కొల్లా భాస్కర్, పుల్లారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసతో పాటు ఎంపీపీలు గోళ్లపాటి సుధారాణి అచ్చయ్య, సునీత బ్రహ్మానందరెడ్డి, ఉషామురళి, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బాలినేని

సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ బుధవారం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కనిగిరికి చెందిన లక్ష్మీదేవికి రూ.లక్ష, సిఎస్ పురం నకు చెందిన వేముల నరసయ్యకు రూ.50 వేలు, కనిగిరికి చెందిన మూలే పాపిరెడ్డికి రూ.1.80 లక్షలు, మూల నాగేశ్వరమ్మకు రూ.90 వేలు, సుబ్బులకు రూ.55 వేలు, హనుమంతునిపాడుకు చెందిన వెంకమ్మకు రూ.5 లక్షలు, వంగపాడుకు చెందిన రోహన్‌కు 1.75 లక్షలు, పామూరుకు చెందిన వెంకట రామయ్యకు రూ.45 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, కనిగిరి, పీసీపల్లి ఎంపీపీలు దంతలూరి ప్రకాశం, జఫన్య, సర్పంచి బాబు, కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్, వైసిపి నాయకులు మూలే మాలకొండారెడ్డి, సిద్ధారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

అశోక్‌బాబుకు ఆ అర్హత లేదు : టిడిపి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబుకు మాజీ మంత్రి నక్కా ఆనందబాబును విమర్శించే అర్హత, హక్కు లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్ ద్వారా అశోక్ బాబు మాట్లాడుతూ ఆనందబాబు దళిత వ్యతిరేకి అని, ప్రజలకు అందుబాటులో లేకుండా గుంటూరులో ఉంటారని ప్రస్తావిస్తూ ఆరోపించ టాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఆనందబాబు ఎక్కడున్నా కార్యకర్త ఒక్క ఫోన్ చేస్తే ఏ పని మీదైనా కాకిలా వాలిపోతూ ఉంటారని అన్నారు. ప్రతిరోజు నియోజకవర్గంలో ఏదో ఒక మండలంలో తిరుగుతూ వివిధ రకాల కార్యక్రమాల్లో ఉంటారనేది కనిపించడం లేదని ప్రశ్నించారు. ఎక్కడి నుండో వచ్చి ఇక్కడ ఉంటూ, కనీసం నియోజకవర్గ ఎల్లలు కూడా తెలియని వ్యక్తి 15ఏళ్లుగా ప్రజలతో మమేకమై పనిచేస్తున్న ఆనందబాబు పట్ల వ్యాఖ్యలు చేయటం సరైనది కాదన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉంటూ దళిత, గిరిజనులకు చెందాల్సిన సబ్‌ప్లాన్ నిధులతో అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ఆనందబాబు అమలు చేశారని గుర్తు చేశారు. నేడు అదే శాఖలో పనిచేస్తున్న మీ నాగార్జున గడిచిన ఐదేళ్లలో దళిత, గిరిజనులకు ఒక పనైనా చేశారని ప్రశ్నించారు. వైసిపి ఇన్చార్జిగా ఉన్న మీవెంట మొత్తం కార్యకర్తలు నడుస్తున్నారాని ఒకసారి వెనకకు తిరిగి పరిశీలించుకోవాలని హితవు పలికారు. ఇక్కడే పుట్టి పెరిగి 15ఏళ్లకుపైగా ప్రజలతో మమేకమై ఉన్న నాగార్జునకే ఇక్కడ స్థానం లేక మరో ప్రాంతానికి తరలిస్తే, ఎక్కడి నుండో వచ్చిన నిన్ను ప్రజలు ఎంతవరకు ఆదరిస్తారో గుర్తుంచుకోవాలని అన్నారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు పూర్తయితే టిడిపి రాష్ట్రంలో గెలుస్తుందని అన్నారు. ఆ తర్వాత అశోక్‌బాబు కూడా తట్ట బుట్ట సర్దుకుని వెళ్లాల్సి వస్తుందని ఘాటుగా హెచ్చరించారు. టిడిపి కార్యకర్తలంతా ఐక్యంగా ఉన్నారని అన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ధీటైన సమాధానం చెబుతామని అన్నారు. నీకు దమ్ము, ధైర్యం ఉంటే ఏడాదికి ఒకటిన్నర నుండి రెండు కోట్లు ఆదాయం ఉన్న భట్టిప్రోలు పంచాయతీలో జరిగే అవినీతిపై చర్యలు తీసుకోగలవాని సవాళ్లు విసిరారు. ఉపాధి హామీ పథకంలో జరిగిన రూ.60లక్షల కుంభకోణం పై అన్ని ఆధారాలతో వెలికితీశామని, దానిపై ఎందుకు ప్రశ్నించటం లేదని అన్నారు. ఇప్పటికైనా ఆనందబాబుపై చౌక బారు వ్యాఖ్యలు మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వై కరుణ శ్రీనివాసరావు, బట్టు మల్లికార్జునరావు, యడ్ల జయసీలరావు, కనపర్తి సుందరరావు, కంభం సుధీర్ పాల్గొన్నారు.

సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా

రామకూరులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణారెడ్డి కోరారు. మండలంలోని భగవాన్ రాజుపాలెం, బయట మంజులూరు, రామకూరు, కొండ మంజులూరు, కోటపాడు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను రేణింగవరం ఎస్ఐ కె తిరుపతిరావుతో కలిసి బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా ర్యాంపులు, మంచినీరు, విద్యుత్తు, ఫ్యాన్ల సౌకర్యాలు ఉండాలని అన్నారు. తలుపులు, కిటికీలు లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఓటు హక్కు అనేది ప్రజలకు ఆయుధం లాంటిదని అన్నారు. ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకుంటే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. డబ్బుకు, మద్యానికి మరే ఇతర ప్రలోభాలకు లొంగి అవినీతిపరులకు ఓటు వేస్తే ఐదేళ్లపాటు మనల్ని మనం అమ్ముకున్నట్లేనని అన్నారు. అవినీతి, అక్రమాలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడక తప్పదు అన్నారు. ఎన్నికల సమయాల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా శాంతియుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా ప్రజలంతా సహకరించాలని కోరారు. ఎస్ఐ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో గొడవలకు, ఘర్షణలకు పోకుండా ప్రజాస్వామ్య యుతంగా ఎవరి ఓటు వారు స్వేచ్ఛగా వేసుకోవాలని కోరారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఆలపాటి

మాజీ మంత్రి ఆలపాటి పర్యటన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని కొత్తూరు లంక గ్రామానికి చెందిన అరవపల్లి శ్రీనివాసరావు, సత్యవాణి కుమార్తె కృష్ణ పుష్పల - రవితేజల వివాహ వేడుక స్థానిక శ్రీ కాకతీయ కళ్యాణ మండపంలో జరిగిన వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనకాల మధుసూదన ప్రసాద్ నూతన వధువు, వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో రాజేంద్రప్రసాద్ విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి చెందాల్సిన రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా, వ్యవస్థలన్నిటినీ నిర్వీర్యం చేసిన ఘనత వైసిపికి చెందుతుందని అన్నారు. పూర్తిగా విద్య విధానాన్ని నాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులు పెరగాలని అన్నారు. మానవ వనరులు పెరగాలంటే విద్యా విధానంలో మార్పులు రావాలని, అభివృద్ధి చెందిన దేశాలు విద్యా విధానానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తాయని అన్నారు. చంద్రబాబు విద్యావిధానానికి అత్యంత ప్రాముఖ్యత ఇచ్చినట్లు చెప్పారు. ప్రతి పల్లెకు ఒక స్కూలు, 5కిలోమీటర్ల దూరంలో ఉన్న పల్లెలకి అప్పర ప్రైమరీ స్కూలు, హైస్కూలు ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను పేద విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత పాఠశాలల విలీనం పేరుతో ఎత్తేసి రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు ఏర్పాటు చేశారని అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పేరు మార్చి జగనన్న విదేశీ విద్య పేరు పెట్టుకున్నప్పుడే ఎస్సీ, ఎస్టీలపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని అన్నారు. కరోనా టైంలో ఉపాధ్యాయులను బ్రాందీ షాపుల దగ్గర పెట్టినప్పుడు విద్యపై ఉపాధ్యాయులపై ఎంత గౌరవం ఉందో అర్థమైందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

రోడ్డు భద్రత ఆర్‌టిసి ఉద్యోగుల బాధ్యత

డిఎస్‌పి వెంకటేశులు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రతినిత్యం ప్రజల ప్రయాణ అవసరాలు తీర్చే ఆర్టీసీ ఉద్యోగులు ప్రమాదాల నివారణకు సైనికుల్లా, రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని డిఎస్పి టి వెంకటేశులు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజిలో ఆయన కార్మికులతో మాట్లాడారు. ఆర్టీసీలో క్షేత్రస్థాయిలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లకు రహదారులపై ఎదురయ్యే వివిధ సమస్యలకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు తమ విధుల్లో భాగంగా రహదారి భద్రతపై దృష్టి సారించాలని అన్నారు. ప్రతినిత్యం రహదారులపై వాహనాలు నడిపే ఆర్టీసీ డ్రైవర్లు అతివేగంతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించి అనుక్షణం జాగ్రత్తలు తీసుకొని పూర్తిస్థాయిలో ప్రమాదాలు నివారించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి డిపో నుండి ప్రమాదరహిత వాహన చోదకులు (డ్రైవర్లు)కు, బాపట్ల డిపోకు చెందిన ముగ్గురు డ్రైవర్లు కలిపి 15మందికి బెస్ట్ డ్రైవింగ్ ప్రశంసా పత్రాలు, నగదు పారితోషికాన్ని అందజేశారు. డిపిటిఒ, ఉమ్మడి గుంటూరు జిల్లా డిప్యూటీ సీఎంఇ ఆధ్వర్యంలో జరిగిన సభలో రవాణా శాఖ జిల్లా అధికారి సురేష్, బాపట్ల, చీరాల, అద్దంకి , రేపల్లె డిపో మేనేజర్లు, ట్రాఫిక్, మెకానికల్ ఇన్చార్జిలు, ఆర్టీసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఆర్‌టిసి అధికారి

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వివిధ పంచాయతీల వారిగా ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీఓ జి కాశయ్య తెలిపారు. అడవిపాలెంలో-1, చవిటిపాలెంలో -1, ఏల్చూరులో-1, కొప్పరంలో-2 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన వాళ్ళు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 12నాటికి 18ఏళ్ళు పూర్తి కాబడి ఉండి 35 ఏళ్ల లోపు వాళ్లు దరకాస్తు చేసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కలిగి ఉండి, నాయకత్వ లక్షణాలు ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఏ గ్రామం నుండి దరఖాస్తు చేస్తున్నారో ఆ గ్రామ నివాసి అయి ఉండాలని అన్నారు. ఎటువంటి పెండింగ్ కేసులు ఉండకూడదని అన్నారు. ఈనెల 14నుండి 19 వరకు దరకాస్తులు స్వీకరిస్తామన్నారు. 20న పరిశీలన, 22, 23న తమ కార్యాలయంలో ఇంటర్వ్యూలు చేసి, 26నుండి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

రేపల్లె : వివిధ సచివాలయాల పరిధిలో వలంటీర్ల ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీఓ కె శ్రీనివాసులురెడ్డి బుధవారం తెలిపారు. అర్హులైన, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బేతపూడిలో ఒకటి, కారుమూరులో ఒకటి, పేటేరులో రెండు, పెనుమూడిలో ఒకటి ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 14నుండి 19లోపు పంపాలని కోరారు. గడువు ముగిసిన అనంతరం సంబంధిత ఎంపీడీఓ ఆధ్వర్యంలో కమిటీ ద్వారా మౌఖిక పరీక్షలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు.

వాణిజ్య బ్యాంకులకు ధీటుగా అర్బన్ బ్యాంకు

ప్రజాశక్తి - బాపట్ల

పెరుగుతున్న ప్రజల ఆర్థిక అవసరాల దృష్ట్యా వాణిజ్య బ్యాంకులకు ధీటుగా బాపట్ల కోపరేటివ్ బ్యాంకు ఖాతాదారులకు విశిష్ట సేవలు అందిస్తోందని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. ఖాతాదారులకు మరింత సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు బ్యాంకు భవన సముదాయాన్ని ఆధునికరించి, కింది భాగంలో ఏర్పాటు చేసిన బ్యాంకు కౌంటర్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లాకర్లను ఏర్పాటు చేసి ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అదిస్తున్నారని అన్నారు. పట్టణంలో చరిత్ర గల అర్బన్ బ్యాంకు ఖాతాదారులకు, రైతులకు రుణ సదుపాయాలను కల్పిస్తోందని అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ గర్నెపూడి వెంకటేశ్వరరావు, సహకార శాఖ అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవి, బ్యాంకు డైరెక్టర్లు బొమ్మిశెట్టి హరనాథ మురళి, బి సంగమేశ్వరశాస్త్రీ, ఇనుపగోళ్ళ రంగారావు, పులిపాక రఘురామ్, ఉమామహేశ్వరరావు, ఆనంద్, బ్యాంకు ఇంచార్జ్ కార్యదర్శి ఎ గోపాల్, బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు హరి ప్రకాష్ పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంక్ కౌంటర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోన

హైకోర్టును ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని విజయనగర్ కాలనీలో 2014 అక్టోబర్ 10న జన్మభూమి గ్రామ సభ సందర్భంగా సర్పంచి దుడ్డు రూపవతి ఆమె భర్త దుడ్డు మధుబాబుపై జరిగిన దాడి కేసు విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో న్యాయస్థానం కేసును కొట్టి వేసింది. తమకు న్యాయం జరగలేదని బాధితులు దుడ్డు రూపవతి, మధుబాబు హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. క్రిమినల్ నెంబర్ 91/2024గా నమోదైన అప్పీల్ కేసు న్యాయమూర్తి కె సురేష్‌రెడ్డి ఎదుట విచారణకు రాగా ఫిర్యాదు దారు దుడ్డు రూపవతి హాజరు అయ్యారు. ఫిర్యాదు దారు అప్పీలెంట్ తరుపున సీనియర్ న్యాయవాది వై కోటేశ్వరరావు (వైకె) అప్పీలెంట్ తరుపున వాదనలు వినిపిస్తూ అప్పీల్ చేయవలసి వచ్చిన కారణాలను కోర్టుకు వివరించినట్లు తెలిపారు. కేసులో ప్రధాన నిందితుడైన చీరాల మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణ మోహన్ అతని సోదరుడు ఆమంచి శ్రీనివాసరావు అలియాస్ స్వాములు మరో 21మంది నిదితులకు నోటీసులు జారీ చెయాలని న్యాయమూర్తి ఆదేశించారు. మార్చి 11కు విచారణ వాయిదా వేశారు. గ్రామ సభ జరుగుతున్న సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్, శ్రీనివాసరావుతోపాటు వారి వెంట వచ్చిన కొందరు దళిత సర్పంచ్ దుడ్డు రూపవతి ఆమె భర్త దుడ్డు మధుబాబుపై దాడి చేసి గాయ పరచి, కులం పేరుతో దూషించారని, బూతులు తిట్టి అవమాన పరిచారని చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు అప్పట్లో నమోదు చేసినట్లు తెలిపారు. 22మంది సాక్షులను కోర్టు నమోదు చేసిందని, అయినప్పటికీ కేసు కొట్టివేసిన దృష్ట్యా ఫిర్యాది దుడ్డు రూపవతి హైకోర్టును ఆశ్రయించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ప్రభుత్వ పాఠశాల్లో గైర్హాజరైన పిల్లలను గుర్తించి పర్యవేక్షించాలని ఎపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. మండలంలోని మక్కినవారిపాలెంలో వివిధ పాఠశాలలను, అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించారు. పిల్లలకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. అక్కడికి వచ్చిన బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. సచివాలయ సిబ్బందితో సమావేశం అయ్యారు. బాల్య వివాహాల నిర్మూలన అంశంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది తీసుకోవలసిన చర్యలను వివరించారు. జెడ్‌పి ఉన్నత పాఠశాలను సందర్శించి, మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కలిగి ఉండి తన పొరుగువారితో జాగ్రత్తగా మసులుకోవాలని అన్నారు. 1098, 100 టోల్ ఫ్రీ నెంబర్లపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు పాఠశాల గోడలపై రాయించాలని అన్నారు. కంప్లైంట్ బాక్స్ లను పాఠశాల ఆవరణలో ఉంచి పిల్లల నుండి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ దినేష్ కుమార్, హెచ్ఎం ఎం శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రమీల, ఎంఎన్‌కెఎస్ గంగాభవాని, నాగలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ చేస్తున్న బత్తుల పద్మావతి

ప్రజాశక్తి
గురువారం 15 ఫిబ్రవరి 2024

మృతుల ఓట్ల తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

◆ 50మంది బిఎల్‌ఒలకు షోకాజ్ నోటీసులు ◆ కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఓటర్ల ఫొటోలు డబుల్ ఎంట్రీలు, మృతుల ఓట్లు తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో మృతుల పేర్లు తొలగించలేదని వస్తున్న ఆరోపణలపై సుమోటోగా ఫిర్యాదులు స్వీకరించి విచారిస్తున్నామని తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలు అత్యంత పారదర్శకతతో నిర్వహించడానికి యంత్రాంగం సన్నద్ధమవుతుందన్నారు. ఇప్పటికే 50మంది బిఎల్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. జిల్లాలో గత ఏడాది జనవరి నుంచి ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులపై 2,08,740దరఖాస్తులు అందాయన్నారు. వాటిలో 32,056 దరఖాస్తులను తిరస్కరించామని, 906 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మిగిలినవన్నీ పరిష్కరించామన్నారు. ప్రతిరోజు ఆన్‌లైన్ ద్వారా సుమారుగా 500దరఖాస్తులు నమోదవుతున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అన్ని సూచనలు ఇచ్చామని తెలిపారు. ఎన్నికలు జరిగే ముందు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సవరణ చేసిన తుది జాబితా ప్రచురిస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు వాటిని అందిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల చిరునామాల మార్పు అంశాన్ని నిబంధనల మేరకు ఎన్నికల కమిషన్ అనుమతుల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఒకే పోలింగ్ కేంద్రంలో 1,500మందికి మించి ఓటర్లు ఉంటే అలాంటి ప్రాంతాల్లో ఓటర్ల సౌలభ్యం కొరకు రెండో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ పి వెంకటరమణ, కలెక్టరేట్ ఎఒ కష్ణకాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, బిజెపి నాయకులు రామకష్ణ, కాంగ్రెస్ నాయకులు డి రవి, బిఎస్‌పి నాయకులు జి నాగరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఏ బాలాజీరెడ్డి, సిపిఎం నాయకులు ఎన్ కోటేశ్వరరావు, వైసిపి నాయకులు మాల్యాద్రి, టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

డిప్యూటీ తహశీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న నేతలు

ప్రజాశక్తి - అద్దంకి

ఎపీ జేఏసీ పిలుపు మేరకు తాలూకా పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు బుధవారం విధులకు హాజరై తమ నిరసన తెలిపారు. జేఏసీ తాలూక చైర్మన్ గద్దల కిరణ్ కుమార్, వైస్ చైర్మన్ తాళ్లూరి రమేష్ బాబు, ఎపి ఎన్జీఒ నాయకులు ఏడుకొండలు, రవికుమార్, సిఐటియు, ఏఐటియుసి నాయకులు గడ్డం శ్రీనివాసరావు, అంజయ్య పాల్గొన్నారు. 12వ పిఆర్సి వెంటనే అమలు చేయాలని, ఐఆర్ విడుదల చేయాలని, ఉద్యోగాలపై వత్తిడి తగ్గించుట, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నల్ల రంగు బ్యాడ్జిలు ధరించి హాజరు కావడం, తహశీల్దరులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. 15, 16 తేదిల్లో భోజన విరామ సమయంలో నిరసన తెలియజేయడం, 17న తాలూకా కేంద్రంలో ర్యాలీ, ధర్నా, 20న కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన ప్రదర్శన వంటి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

యద్దనపూడి : మార్టూరు తాలూక ఎపిఎన్‌జిఒ అసోసియేషన్, జెఎసి ఆధ్వర్యంలో యద్దనపూడిలో బుధవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. పిఆర్సి, డిఎ పెండింగ్, సరెండర్ లీవు, సిపిఎస్ రద్దు, కాంట్రాటు ఉద్యోగుల రెగ్యులరైజెషన్ తదితర డిమాండ్లను సాధించుటలో భాగంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు పి చంద్రశేఖర్, కార్యదర్శి గోపి, జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, ఇతర సంఘలా నాయకులు కాలేషా వలి, షఫీ, విజయలక్ష్మి, దేవేంద్ర, అన్ని కార్యాలయాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

పర్చూరు : పిఆర్‌సి, వేతన బకాయిలు, ఐఆర్, సిపిఎస్ వంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ బి ప్రేమ కుమార్, ఎం సత్యనారాయణ, కె కుమారి, యు సుబ్బారావు, ఎం రఫీ పాల్గొన్నారు.

చీరాల : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిద్ర వీడాలని ఎన్జీఒ జెఎసి ప్రసిడెంట్ శేషుబాబు కోరారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సి, రిటైర్డ్ బెనిఫిట్స్, డిఎ, సకాలంలో వేతనాలు చెల్లించాలని అన్నారు. ఆర్డిఒ, ఎంపీడీఒ, మున్సిపల్, ట్రెజరరీ కార్యాలయల వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎపీ ఎన్‌జిఒ, జెఎసి కార్యదర్శి శ్రీనివాసరావు, ఉమా శంకర్, శ్యాం, అనీల్ కుమార్, బొనిగల శ్రీను, ప్రసాద్ పాల్గొన్నారు.

చీరాలలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నరేంద్ర వర్మ

ఒక్క రోడ్డు కూడా వేయలేదు : వేగేశన

ప్రజాశక్తి - బాపట్ల

వైసిపి ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేయలేక పోయారని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఇంటింటికి టిడిపి, జనసేన, టిడిపి జనబాట కార్యక్రమం పట్టణంలోని 13వ వార్డు యాదవ పాలెంలో టిడిపి, జనసేన నాయకుల తో కలిసి బుధవారం నిర్వహించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయంలో ప్రతి వార్డులో సిమెంట్ రోడ్లు వేసామన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు ఒక్కటి వేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. పట్టణంలో కోన పెట్రోల్ బంక్ మాత్రమే వుందని, పాత బస్టాండులో వున్న పెట్రోల్ బంక్ తీసేసి అనుమతులు రానివ్వకుండా రఘుపతి అడ్డుకున్నారని అన్నారు. పట్టణంలో ఒకే పెట్రో ల్ బంకుతో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇసుక దోపిడి, గంజాయి ప్రతి చోట దొరికే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గంజాయి మత్తులో యువకుల మధ్య గొడవలు జరిగి హత్యలు జరుగుతున్నాయని అన్నారు. బాపట్లలో గంజాయి అమ్మకాలకు కోన రఘుపతి కారణమన్నారు.

మహిళల అభ్యున్నతే లక్ష్యం : ఆమంచి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మహిళల అభ్యున్నతే లక్ష్యంగా సిఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో బుధవారం నిర్వహించిన 4వ విడత ఆసరా చెక్కుల పంపిణీ సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు పొదుపు సంఘాల మహిళలకు రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీకి కట్టుబడి రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సిఎం వైఎస్ జగన్ అని ప్రశంసించారు. మండలంలోని 1325 పొదుపు సంఘాల మహిళలకు మంజూరైన రూ.9.75కోట్ల విలువైన చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి సుమితా భాయ్, రాజానాయక్, ఎంపిపి శాంతి భాయ్ బాబునాయక్, ఎంపీడీఓ గొరికపూడి నితిన్, ఎఎస్పార్ క్రాంతి పదం పర్చూరు ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మణచారి, ఎపిఎం జి రాజారత్నం, స్త్రీనిధి మేనేజర్ టి శ్రీనివాసరావు, వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, వైసిపి నాయకులు కాలేషా వలి, గర్నెపూడి రవిచందు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఆమంచి కృష్ణమోహన్

సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా అనాథ వృద్దులకు ఆశ్రయం కల్పిస్తున్న ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివరాజేష్ అభినందనీయుడని వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. వైసిపి నాయకులు నాగరాజు సహకారంతో వృద్దులకు దుప్పట్లను ఆయన బుధవారం అందజేశారు. సేవా దృక్పథం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అనారోగ్య కారణాలతో జూనియర్ ఇంటర్ విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మార్టూరులో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక చెరువు బావి రోడ్డు లోని పడమట బజారులో నివాసం ఉండే తిరుమల శెట్టి ప్రవల్లిక చిలకలూరిపేటలోని ఓ ప్రైవేట్ కాలేజిలో ఇంటర్ చదువుతుంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆమె ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నిత్యావసర సరుకులు అందిస్తున్న ధర్మానందరావు

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కొడాలి ధర్మానందరావు కుమారుడు కొడాలి ప్రభాకర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని గంగవరం మదర్ థెరిస్సా వృద్ధా శ్రమంలోని వృద్ధులకు రు.ఆరు వేల విలువగల నిత్యావసర సరుకులు, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కవి డాక్టర్ బీరం సుందరరావు తనవంతుగా రు.5వేలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు, కోశాధికారి చుండి సాంబశివరావు, మద్దినేని హనుమంతరావు, సోమేపల్లి రామమోహనరావు, వత్సవాయి రాఘవరాజు, గోరంట్ల నాగేశ్వరరావు, షేక్ మొహిద్దీన్ బాషా, ఆశ్రమం నిర్వాహకులు బొడ్డు వరప్రసాద్, యర్రగుంట కృష్ణమూర్తి, వేణు తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సంజీవయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య కీర్తి గడించారని బిఆర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం కన్వీనర్ గుదే రాజారావు అన్నారు. సంజీవయ్య 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా బుధవారం నివాళి అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు, గుంటూరు, బాపట్ల జిల్లాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు హేమలత, పొందుగుల ప్రసాదరావు, దళిత బహుజన రీసెర్చ్ సెంటర్ కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు, కో కన్వీనర్ భగవాన్ దాస్, విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు రేకులగడ్డ చంద్రశేఖరరావు, తమలపాకుల భాస్కరరావు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలో 6వ వార్డులో వరసిద్ధి వినాయక ఆలయ పునర్నిర్మాణానికి రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా పూజలు అందుకుంటున్న వర సిద్ధి వినాయకుడి గుడి శిధిలావస్థకు చేరిందని ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో టిటిడి అధికారులతో మాట్లాడి రూ.26లక్షల నిధులు మంజూరు చేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడుతూ విద్యాలయాలు, దేవాలయాలు అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి కృషి చేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే పురాతన దేవాలయాలను గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నూతన గుడి నిర్మాణానికి పూనుకున్న మోపిదేవికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, వార్డ్ ఇంచార్జ్ ఆకిశెట్టి నాగరాజు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో మోపిదేవి

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

జగనే సిఎం కావాలి : శచీదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి తెలిపారు. 'మహిళలతో మమేకం..స్త్రీ శక్తితో శచీదేవి' కార్యక్రమానికి ఒంగోలు నగరంలో బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శచీదేవి 28వ డివిజన్‌లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానిక కార్పొరేటర్‌తో చర్చించారు. ఇంకా జరగాల్సిన పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. అనంతరంమహిళలతో సమావేశ మయ్యారు. ఈసందర్భంగా శచీదేవి

మాట్లాడుతున్న బాలినేని శచీ దేవి

మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాలు పథకాలు ద్వారా పేదలు ఎంతో లబ్ధి పొందుతున్నారన్నారు. ఒంగోలులో ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నీలంరాజు సరోజ, కార్పొరేటర్లు తాడి కృష్ణలత, వేమూరి భవాని, మహిళా నాయకురాలు పురిణి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

విద్యుత్, తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జున తెలిపారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి నలమలపు అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవి దష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా తగుజాగ్రత్తలు తీసు కోవాలన్నారు. సమావేశంలో విద్యుత్ సమస్యలపై సర్పంచులు, ఎంపిటిసిలు ధ్వజమెత్తారు. కండ్లగుంట సర్పంచి పల్లెర్ల అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సమస్యల గురించి ప్రతిసారీ సమావేశం దృష్టికి తీసుకొస్తున్నా అధికారులు స్పందించడం

మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

లేదన్నారు. వినోదరాయునిపాలెం సర్పంచి అశోక్ మాట్లాడుతూ విద్యుత్ కండక్టర్ల సమస్యను అధికారులు పరిష్కరించ లేదన్నారు. మద్దిరాలపాడు సర్పంచి స్వర్ణ అనురాధ, ఎంపిటిసి మున్నంగి వెంకట్రావు, చదలవాడ సర్పంచి దాసరి వరప్రసాదు విద్యుత్ సమస్యలపై అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ శ్రీనివాసరావు, ఎంపిడిఒ మహాలక్ష్మి, మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మూరి కనకారావు , శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పేరాల చెన్నకేశవులు, లిడ్ క్యాంపు రాష్ట్ర డైరెక్టరు కంచర్ల సుధాకర్, ఎంపిటిసిలు సర్పంచులు, సహకార సంఘ చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం : మంత్రి

వాలంటీర్ల సేవలు అభినందనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన వాలంటీర్ల పరిచయ సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాలంటీర్లు కరోనా సమయం లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలు అందించిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులు, మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మూరి కనకారావు, రాష్ట్ర డైరెక్టర్లు కంచర్ల సుధాకర్ , పేరాల చెన్నకేశవులు, పోలినేని కోటయ్య,ఎంపిడిఒ మహాలక్ష్మి, ఇఒఆర్ కుమారి, కార్యదర్శులు, సర్పంచులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన పి.పరమేశ్వర రెడ్డి కలెక్టర్ దినేష్ కుమార్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన పి.పరమేశ్వర రెడ్డికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు, పోలీస్ శాఖ, అధికార యంత్రాంగం మధ్య సమన్వయం, జిల్లాకు సంబంధించి పలు అంశాలపై వీరు చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతియుతంగా

కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌పి

ఎన్నికలు జరిగేలా సమిష్టి కషి అవసరమని తెలిపారు. ఎన్నికల సజావుగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి పరమేశ్వర రెడ్డి తెలిపారు. ఎస్‌పి వెంట అదనపు ఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహకారంతో గ్రామాభివద్ధి ప్రారంభించారు. శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామంలో పలు అభివద్ధి కార్యక్రమాలకు బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచి పాకనాటి అనసూయమ్మ ప్రతినిధి పాకనాటి సుబ్బారెడ్డి, ఉప సర్పంచి కాళహస్తి వెంకారెడ్డి, మాజీ ఎంపిటిసి బిల్లా కోటేశ్వరరావు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రావెల్ రోడ్లు, శివాలయం ఎదురు ఉన్న కోనేరు కుంటపై వాకింగ్ ట్రాక్ మరియు జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, వైసిపి నాయకులు , కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఈ నెల 16న నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి. సిఐటియు నాయకులు వేసుపోగు మోజస్ కోరారు. బంద్, సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టడానికి ఈనెల 16న దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె నిర్వహిస్తున్నట్లు

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు పడిదపు రవికుమార్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె. నాంచార్లు వ్యవసాయకార్మిక సంఘం నాయకుడు బాలకోటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయబ్ రసూల్, బాబూరావు పాల్గొన్నారు.

సంజీవయ్య ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పేద ప్రజల సంక్షేమానికి అనేక సంస్కరణలను తీసుకువచ్చిన మహనీయులు డాక్టర్ దామోదరం సంజీవయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని వాటిని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. డాక్టర్ దామోదరం సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించకుని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత లతో కలసి కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సంజీవయ్య విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఫిబ్రవరి 14, 1921లో జన్మించిన సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా అతి చిన్న వయసులోనే సేవలందించారన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయులయ్యారన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ బడుగు పేద ప్రజలకు మేలు జరగాలన్న

నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట, కలెక్టర్ దినేష్ కుమార్

లక్ష్యంతో సంజీవయ్య చేపట్టిన సంస్కరణలు నేటికి కూడా ఆచరణలో అమలు జరుగుతున్నాయన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య గొప్ప సంస్కరణ వాది, గొప్ప నాయకుడని తెలిపారు. అనంతరం ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో దామోదరం సంజీవయ్య విగ్రహ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత సంజీవయ్య చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యుటీ డైరెక్టర్ శ్రీలక్ష్మా నాయక్, డిటిసి ఆర్. సుశీల, దామోదరం సంజీవయ్య విగ్రహ కమిటీ ప్రతినిధులు యాదల అరుణ్ కుమార్, దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు, దళిత హక్కులపరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, నాయకులు యాదాల రాజశేఖర్, విశ్రాంత ఇన్‌కంట్యాక్స్ ఆఫీసర్ ఆర్.సదానందరావు, ఆర్థిక సంఘం డైరెక్టర్ కాకి కృపారావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా : మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి కలెక్టరేట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి కలెక్టర్ రంజిత్ బాషా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి దామోదరం సంజీవయ్య చేసిన కషిని ఈ సందర్భంగా కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, జిల్లా ఎస్‌సి సంక్షేమ సాధికారత అధికారి జె.రాజదిబోరా, సహాయ సంక్షేమ అధికారులు సత్యనారాయణ, సైదారెడ్డి, యువ స్వరూప, శ్రీనివాసరావు, రమణారెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశాన్ని మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులను ఆదేశించారు.కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డితో కలసి మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని, రవాణాను అరికట్టడానికి పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాల పట్ల ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించి, వాటి నియంత్రణకు మేలైన మార్గమని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో డి-అడిక్షన్ సెంటర్ ఉండేలా చర్యలు తీసువాలన్నారు. చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలన్నారు. ఎస్‌పి పి. పరమేశ్వర రెడ్డి

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

మాట్లాడుతూ, ప్రతి కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీలు పటిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం నియంత్రించే డి-ఎడిక్షన్ కేంద్రాలు, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రవాణా వ్యవస్థ పై నిఘా ఉందని, జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్నీ శాఖల సహకారంతో అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి కె.నాగేశ్వర రావు, సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవి కుమార్, డిటిసి ఆర్.సుశీల, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మా నాయక్, రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, డ్రగ్ కంట్రోల్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.